

గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి వేముల



జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న నాయకులు

# గులాబీ పార్టీలోకి వలసల జోరు

వేల్పూర్, అక్టోబర్ 30: సీఎం కేసీఆర్ జనరంజక పాలన చూసి ఉమ్మడి జిల్లాలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారు. తాజాగా భీమ్‌గల్ మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ బాలగంగాధర్ అనుచరులు, బీజేపీ నుంచి వడ్ల సంఘం అధ్యక్షుడు ముప్పారం శ్రీధర్ అనుచరులు, కాంగ్రెస్ భీమ్‌గల్ మండల జనరల్ సెక్రటరీ, బాబాపూర్ 9వ వార్డు మెంబర్ ఎండీ హఫీజ్, బాల్కొండ ఏబీ నగర్ నుంచి లయన్స్ యూత్, ఏబీ బాయ్స్ యూత్ సభ్యులు, మోర్తాడ్ మండలం పాలెం గ్రామం నుంచి బుల్స్ యూత్ యంగ్ బ్రదర్స్ యూత్, యువ మాదిగ సేన యూత్ సభ్యులు, కాంగ్రెస్, బీజేపీకి చెందిన సుమారు 200 మంది నాయకులు, యువకులు మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి మంత్రి సాదరంగా ఆహ్వానించారు.

**ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సమక్షంలో ..**

ఆర్మూర్, అక్టోబర్30: ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలోని ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి నివాసానికి వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, యువకులు భారీ సంఖ్యలో వచ్చి జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలోకి చేరుతున్నారు. సోమవారం ఆలూర్ మండలం మచ్చర్ల గ్రామానికి చెందిన వంశీ, రాజు ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరారు. తమని ప్రలోభాలకు గురి చేసి కాంగ్రెస్ పార్టీ కండువాను బలవంతంగా వేసినట్లు తెలుపుతు జీవన్‌రెడ్డి సమక్షంలో తిరిగి బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు శృంగారం ప్రవీణ్, నవీన్, రమేశ్, మురళీ, నందిపేట మండలం వన్నేల్(కే) , సిద్దాపూర్ గ్రామానికి చెందిన యువకులు జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



బోధన్ ఎమ్మెల్యే షకీల్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులు

**సొంత గూటికి చేరుకున్న ఎంపీటీసీ దంపతులు**

నందిపేట్, అక్టోబర్ 30: డొంకేశ్వర్ మండలం తొండాకూర్ గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యురాలు మద్దుల రాణీ మురళి దంపతులు తిరిగి బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. రెండు రోజుల క్రితం బీజేపీలో చేరిన ఎంపీటీసీ దంపతులు తిరిగి బీఆర్‌ఎస్‌లోకి వచ్చారు. జీవన్‌రెడ్డి సమక్షంలో తిరిగి బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ సంతోష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ దేవేందర్, రాష్ట్ర నాయకుడు రాజారాం యాదవ్, లోక హన్మాండ్లు, మహేందర్, సుక్కి సుధాకర్ పాల్గొన్నారు.

**బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ సమక్షంలో..**

బోధన్, అక్టోబర్ 30: బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ సమక్షంలో సాలూర, బోధన్ మండలాలకు చెందిన వివిధ గ్రామాల కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కులసంఘాల ప్రతినిధులు బీఆర్‌ఎస్‌లో చేరారు. సాలూర మండల కేంద్రంలో ఆ మండలం బీఆర్‌ఎస్ ఎన్నికల కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం వీరంతా బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి మహ్మద్ షకీల్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్‌లో చేరినవారిలో సాలూర మండలంలోని సాలూర, తగ్గెల్లి, కుమ్మన్‌పల్లి, సిద్దాపూర్ గ్రామాలు, బోధన్ మండలం హంగర్గా, కొప్పర్గ గ్రామాలకు చెందిన వారు ఉన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



కమ్మర్‌పల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీసీవో సింహాచలం



ఏర్గట్లలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏవో అబ్దుల్ మాలిక్

కమ్మర్‌పల్లి, అక్టోబర్30: రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని జిల్లా సహకార అధికారి సింహాచలం కోరారు. సోమవారం మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. 'ఏ' గ్రేడ్ ధాన్యానికి రూ.2,203, 'బీ' గ్రేడ్ (కామన్ రకం) ధాన్యానికి రూ.2,183 మద్దతు ధర చెల్లిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రేగుంట దేవేందర్, తహసీల్దార్ భాస్కర్, మండల వ్యవసాయాధికారిణి లావణ్య, ఏఈవో కావ్య, పీఏసీఎస్ సెక్రటరీ శంకర్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ గడ్డం నర్సారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

**ఏర్గట్లలో..**

ఏర్గట్ల, అక్టోబర్ 30: మండల కేంద్రంలోని సొసైటీ వద్ద మండల వ్యవసాయధికారి మహ్మద్ అబ్దుల్ మాలిక్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు కొనుగోలు కేంద్రానికి పట్టాపాస్‌బుక్, ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్ కాపీలను తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవో స్నేహ, సీఈవో శ్రీనివాస్, సహకార సంఘం సిబ్బంది సతీశ్ గౌడ్, సాయిబాబా, సాయిపవన్, తదితరులు పాల్గొన్నారు.

**ధాన్యం, సోయా కొనుగోలు కేంద్రం ప్రారంభం**

బోధన్ రూరల్, అక్టోబర్ 30: సాలూర మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం, సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని బోధన్ వ్యవసాయ శాఖ అధికారి సంతోష్‌నాయక్, సొసైటీ కార్యదర్శి బస్వంత్‌రావుపటేల్‌తో కలిసి ప్రారంభించారు. సోయాబీన్ క్వింటాలుకు రూ.4600 మద్దతు ధర చెల్లిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో అపర్ణ, సంఘం డైరెక్టర్లు పాల్గొన్నారు.

**నవీపేట మండలంలో..**

నవీపేట, అక్టోబర్ 30: మండలంలోని నాళేశ్వర్, బినోలా, జన్నేపల్లి, మోకన్‌పల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మోహన్ ప్రారంభించారు. కార్యక్రమంలో సీఈవో మేకల రమేశ్, మోకన్‌పల్లి మాజీ ఎంపీటీసీ దూడల బాల్‌రాజ్‌గౌడ్ పాల్గొన్నారు.

**రెంజల్ మండలంలో..**

రెంజల్, అక్టోబర్ 30: స్థానిక సహకార సంఘం పరిధిలోని రెంజల్, బోర్గాం, తాడ్‌బిలోలి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ సీఈవో రాముగౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఈవో ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

**ఎడపల్లి మండల కేంద్రంలో ..**

ఎడపల్లి, అక్టోబర్ 30: మండల కేంద్రంలో ఐకేపీ, సొసైటీ ఆధ్వర్యంలో వేర్వేరుగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఏపీఎం సాయిలు, సొసైటీ సిబ్బంది ప్రారంభించారు. మట్టి, తాలు లేకుండా శుభ్రం చేసి ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని కోరారు.

**పడకల్ గ్రామంలో..**

జక్రాన్‌పల్లి, అక్టోబర్ 30 : జక్రాన్‌పల్లి మండలంలోని పడకల్ గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ సీఈవో తిరుపతిరెడ్డి ప్రారంభించారు.

**చాంద్రాయాన్‌పల్లిలో ..**

ఇందల్వాయి, అక్టోబర్ 30 : ఇందల్వాయి మండలం చాంద్రాయాన్‌పల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ఏఈవో ప్రకాశ్‌గౌడ్ ప్రారంభిచారు. సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు బీఆర్‌ఎస్ కార్యాలయం ప్రారంభం

నవీపేట, అక్టోబర్ 30: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ మంగళవారం ప్రారంభిస్తారని ఎంపీపీ సంగెం శ్రీనివాస్, పార్టీ నాయకులు తెడ్డు పోశెట్టి, నీరడి బుచ్చన్న తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో వారు మాట్లాడారు. నిత్యం పార్టీ కార్యాలయంలో నిర్వహించే పలు కార్యక్రమాలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని అన్నారు.

## పోస్టర్ల ఆవిష్కరణ




పోస్టర్లు ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు

శక్కర్‌నగర్, అక్టోబర్ 30: నవంబర్ 4న హైదరాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనం పోస్టర్లను బోధన్ పట్టణంలోని న్యాయస్థానం ఎదుట సోమవారం న్యాయవాదులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు వెంకటేశ్వర్ రావు దేశాయ్, జి.శ్యాంరావు, ఆబేద్ అహ్మద్ సోఫీ, లీగల్ సెల్ ఇన్‌చార్జీ తర్ల శంకర్, సూర్య ప్రకాశ్, మాధవీ లత, జి. శంకర్, శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

**ఆర్మూర్‌లో..**

ఆర్మూర్, అక్టోబర్30: నవంబర్ 4న బీఆర్‌ఎస్‌కు మద్దతుగా హైదరాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనం పోస్టర్లను ఆర్మూర్ కోర్టు ఆవరణలో న్యాయవాదులు ఆవిష్కరించారు. న్యాయవాదులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో లీగల్ సేల్ ఆర్మూర్ కన్వీనర్ ఎంకే నరేందర్, న్యాయవాదులు ఖాందేశ్ శ్రీనివాస్, జక్కల శ్రీధర్, ఆవారి రమేశ్, ఖాందేశ్ సంగీత, గణేశ్, జీజీ రామ్, బండారి దాస్, ఎంకే నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు వైద్య పరీక్షలు



నీలాలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

రెంజల్, అక్టోబర్ 30: మండలంలోని నీలా గ్రామంలో సోమవారం వృద్ధుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ కోశాధికారి రవీందర్, బోధన్ డివిజన్ వైస్ చైర్మన్ అశ్వక్ అహ్మద్ ప్రారంభించారు. సంచార వాహనం ద్వారా 64 మందికి రక్త, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులను అందజేశారు. పొగ తాగడం, గుట్కా, బీడీ, సిగరేట్ పూర్తిగా మానేయాలని, సీజనల్ వ్యాధులపై వృద్ధులు తీసుకోవాల్సిన జాగ్రతలను వివరించారు. కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పీ. ఇమ్రాన్, లక్ష్మీనారాయణ, రెడ్‌క్రాస్ పీఆర్‌వో రామకృష్ణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాణి, ఆరోగ్య కార్యకర్తలు సరోజ, శోభ తదితరులు పాల్గొన్నారు.

## తగ్గుతున్న ఎస్సారెస్పీ నీటిమట్టం

మెండోరా, అక్టోబర్ 30: కాలువలకు నీటి విడుదల కొనసాగుతుండడంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో నీటిమట్టం తగ్గుతోందని ఏఈఈ రవి సోమవారం తెలిపారు. ప్రాజెక్టు ప్రధాన కాలువ కాకతీయ నుంచి 3 వేల క్యూసెక్కులు, లక్ష్మి 200, సరస్వతి 500, అలీసాగర్ ఎత్తిపోతలకు 360, మిషన్ భగీరథ తాగునీటి అవసరాల కోసం 152 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామన్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు (90.313 టీఎంసీలు) కాగా సోమవారం సాయంత్రానికి 1089.90 అడుగులు (84.291 టీఎంసీలు) నీటి నిల్వ ఉందన్నారు.

## శివాలయంలో పూజలు

ఆర్మూర్‌టౌన్, అక్టోబర్30: పట్టణంలోని నవనాథ సిద్ధేశ్వర ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినితాపవన్, కౌన్సిలర్ ఇట్టెడి నర్సారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి శివాలంలో లింగానికి పంచామృతాలతో అభిషేకం చేశారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలకు ఆలయ పరిసర ప్రాంతాల్లో పల్లకీసేవ నిర్వహించారు. తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన ప్రసాదాన్ని భక్తులు స్వీకరించారు.